క్లుప్తంగా

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



మరికల్: మండలంలో ఎలిగండ్ల గ్రామంలో ఏర్పాటు చేయనున్న అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు బుధవారం బ్లాక్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు హన్మంతు, ఎంఆర్‌పీఎస్ నాయకులు అనిల్‌కుమార్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ దాతల సహకారంతో విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. మూడు నెల లోపు విగ్రహాన్న ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎల్లగౌడ్, చెన్నయ్య, హన్మంతు, ఆనంద్, శ్రీరామ్, రాములు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

మాగనూర్: రైతులు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని మండల వ్యవసాయ అధికారి సుదర్శన్‌గౌడ్ అన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి తళంకేరి గ్రామాన్ని క్లస్టర్‌గా ఎంపిక చేసినందున గ్రామంలోని రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం చేయడానికి ముందుకు వచ్చిన రైతులకు 50 శాతం సబ్సిడీతో పవర్ స్ప్రే అందజేస్తామన్నారు. అలాగే సుభిక్ష అగ్రి ఫౌండేషన్ ద్వారా 50 శాతం సబ్సిడీతో దేశియ రకం వరి విత్తనాలు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఏఈవో అపర్ణ , రైతులు పాల్గొన్నారు.

కళాశాలకు చేరిన పుస్తకాలు



ధన్వాడ: కళాశాలలు పునఃప్రారంభం కావడంతో విద్యార్థులకు పుస్తకాలు అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. బుధవారం ధన్వాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చిన పాఠ్య పుస్తకాలను ప్రిన్సిపల్ అబ్దుల్ ముజిద్ తీసుకున్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం అలాగే రెండో సంవత్సరానికి సంబంధించి మొదటి విడత పుస్తకాలు వచ్చినట్లు తెలిపారు. కళాశాలలో విద్యార్థులు చేరే సంఖ్యను బట్టి మరిన్ని పుస్తకాలు వస్తాయన్నారు. పదో తరగతి పూర్తి అయిన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరాలని సూచించారు.

పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

కోస్గి రూరల్: ప్రతి గ్రామంలోని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హౌసింగ్ ఏఈ శివకుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని 14వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ, లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం నుంచి విడతల వారిగా నిధులు మంజూరవుతాయని తెలిపారు. అలాగే నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇద్రిస్ , దేవేందర్ ,బెజ్జు నర్సింములు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి

కోస్గి రూరల్: ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి బట్ట సంచులను వాడాలని అలాగే ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజు అన్నారు. బుధవారం 100 రోజుల కార్యాచరణలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో తడి-పొడి చెత్తపై ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేరు వేరు బుట్టలలో వేయాలని, తడి చెత్త నుంచి ఎరువులు తయారు చేయవచ్చన్నారు. అమృత్‌జల్ పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామన్నారు. కార్యక్రమంలో మేనేజర్ అనిల్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్ మోహిన్ బాషా, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

యోగా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నారాయణ పేట ఎడ్యుకేషన్: ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గురువారం నుంచి ఈ నెల 20వ తేదీ వరకు పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న యోగా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పతంజలి యోగా సమితి జిల్లా అధ్యక్షుడు సురేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా కేంద్రంలోని స్థానిక సిటిజన్ క్లబ్ యోగా సెంటర్‌లో ప్రతిరోజు ఉదయం 5.30 నుంచి 7 గంటల వరకు ఉచితంగా యోగా తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యోగా విజ్ఞాన శిబిరాన్ని విజయవంతం చేయాలన్నారు. వివరాలకు 94911 67371, 91828 54086 నంబర్లను సంప్రదించాలన్నారు.



చిన్నపొర్లలో తాడును తెంచుతున్న రైతులు



మద్దూరులో ఏరువాక సందర్భంగా ఎద్దుల ఊరేగింపు



అలంకరించిన ఎద్దులతో యువకులు

ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు

దామరగిద్ద: ఏరువాక పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రమైన దామరగిద్ద, కాన్‌కుర్తి, క్యాతన్‌పల్లి, మొగుల్‌మడ్క గ్రామాల్లో కాడెద్దులను అలంకరించి ప్రత్యేక పూజల అనంతరం ఊరేగించారు. అలాగే ఏరువాక తాడును తెంచి సంబరాలు జరుపుకున్నారు. దామరగిద్ద బసవేశ్వర, క్యాతన్‌పల్లి వీరభద్రేశ్వ ఆలయాల్లో మాజీ జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కోస్గి (మద్దూరు): మండలంలోని రైతులు పశువులకు స్నానాలు చేయించి అందంగా ముస్తాబు చేసి వాటి గ్రామాల్లోని వీధులగుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం వాటికి ఇంట్లో వండిన పిండి వంటలను తినిపించి ఏరువాక పౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు.

నర్వ: ఏరువాక సాగాలో రన్నో చిన్నన్న.. మా కష్టమంతా తీరునో.. రన్నో చిన్నన్న.. అంటూ మండలంలోని అన్నదాతలు బుధవారం ఏరువాక పౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతులు ఇళ్లల్లో పిండివంటలు చేసుకొని పొలాల వద్ద ఎద్దుల గాట్లకు పూజలు నిర్వహించి, ఈ ఏడాది పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు.

ఊట్కూరు: మండలంలోని చిన్నపొర్ల, ఊట్కూరు, మల్లెపల్లి, అమీన్‌పూర్, పులిమామిడి గ్రామాలలో రైతులు కాడెద్దులను అలంకరించి గ్రామ పుర వీధుల్లో శోభయాత్ర చేపట్టి గ్రామ శివారులో ఆనవాయితీగా ఏరువాక తాడును తెంచారు. ఈ వేడుకలలో సింగిల్‌విండో అధ్యక్షుడు బాల్‌రెడ్డి, నాయకులు భాస్కర్, రవిందర్‌రెడ్డి, కత్తలప్ప, కృష్ణయ్యగౌడ్, నారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



మరికల్‌లో ఎద్దులను పరుగులు పెట్టిస్తున్న రైతులు

మరికల్: మండలంలో ఎడ్లబండ్లు, ఎద్దులకు అలంకారాలు చేసి ఏరువాక తాడు కింద పరుగులు పెట్టించారు. మరికల్‌లో సంప్రదాయం ప్రకారం దొరొళ్ల ఎద్దు ఏరువాక తాడును తెంచడానికి యువకులు పోటీపడ్డారు.

ధన్వాడ: మండలంలో అన్నదాతలు అత్యంత వైభంగా జరుపుకునే ఏరువాక పండుగను బుధవారం రైతులు ఘనంగా నిర్వహించుకున్నారు. తమ ఎద్దులను, ఆవులను రంగు రంగులతో అలంకరించి వాటికి పూజలు చేశారు. మండల కేంద్రంలోని మారుతీనగర్, లక్ష్మీవాడ వీధిలో ఎద్దులకు పరుగు పందెం నిర్వహించారు.

కొత్తపల్లి: మండల పరిధిలోని పలు గ్రామాల్లో రైతులు ప్రకృతి అనుకూలించి పంటలు బాగా పండాలని కాడెద్దులకు రంగులు పూసి ఏరువాక పౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు. వర్షాకాలంలో సరిపడా వానలు కురిసి అన్నదాతలకు ఏడాదంతా కలిసిరావాలని పూజలు చేశారు.

చౌడేశ్వరిదేవి దేవాలయంలో అన్నదానం

నారాయణపేట: ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి దేవాలయంలో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్‌కుమార్‌రెడ్డి ఫౌండేషన్ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్నదానం చేశారు.

చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

కోస్గి (మద్దూరు): ఉమ్మడి మద్దూరు మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం 'అమ్మ మాట-అంగన్‌వాడీ బాట' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీడీపీఓ వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వారంలో ఒక రోజు గుడ్డు, బిర్యాని పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, సుగుణ, శివలీల, శశికళ, వరలక్ష్మి, బాగ్యమ్మ, సిద్దమ్మ, ఆయాలు పాల్గొన్నారు.

ధన్వాడ: అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. అలాగే కేంద్రంలోని అన్ని సెంటర్‌లలో బిర్యానీ వండి చిన్నారులకు తినిపించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సరోజా, రాణీ, సంతోష, లక్ష్మి తదితరులు ఉన్నారు.

కోస్గి రూరల్: పట్టణంలోని 8వ సెంటర్‌లో అమ్మ మాట- బడి బాట కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించారు. అనంతరం పిల్లలకు ఆటలు , పాటలు, కథలు చెప్పారు. అంతకుముందు కాలనీలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఇంటింటా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు చంద్రకళ ,అనసూయ, అరుణ, రమాదేవి, హేమలత, ప్రసన్న పాల్గొన్నారు.



ధన్వాడలో అందంగా ముస్తాబు చేసిన అంగన్‌వాడీ కేంద్రం

అంగన్‌వాడీల ర్యాలీ

మరికల్: మండలంలో అంగన్‌వాడీలు బుధవా రం 'అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ సరోజిని మాట్లాడుతూ మూడేళ్లలోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు విద్య బోధన చేస్తామన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మహేశ్వరి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మాగనూర్: మండల పరిధిలోని నల్లగట్టు దగ్గర గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఈ ఏడాది నుంచి ఇంటర్ తరగతులు ప్రారంభిస్తున్నట్లు ప్రత్యేక అధికారి రాధిక తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీ కోర్సులో 40 సీట్లు, ఎంఎల్‌టీ కోర్సులో 40 సీట్లు ఉన్నాయని పదోతరగతి ఉత్తీర్ణత సాధించిన బాలికలు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. తెలుగు మాధ్యమంలో విద్య బోధన ఉంటుందన్నారు. అలాగే తెలుగు, ఆంగ్లం, రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రం , జంతుశాస్త్రం , వృక్షశాస్త్రం, మైక్రో బయాలజీ, బయోకెమిస్ట్రీ బోధించడానికి అర్హత కలిగిన మహిళ అధ్యాపకులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

దేవాలయం నిర్మాణానికి రూ.3 లక్షల విరాళం



ధన్వాడ: మండలంలోని గున్ముక్ల గ్రామంలో కొలువైనశ్రీ కడపరాయ స్వామి క్షేత్రంలో శివాలయం పునః నిర్మాణానికి గౌడ సంఘం నేతలు రూ.3 లక్షలు విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డికి బుధవారం నగదు అందజేశారు. దేవాలయ నిర్మాణంలో ఎలాంటి అవసరం ఉన్న తమ సంఘం నుంచి సహకారం అందజేస్తామని తెలిపారు. విరాళమిచ్చిన వారిలో బాలయ్యగౌడ్, నర్సింహరెడ్డి, నర్సింములు, తిమ్మయ్య, గణేష్, అశోక్‌గౌడ్, కృష్ణయ్య, రాజేందర్, నాగేశ్వర్, శ్రీనివాస్, నాగరాజు, కాశీమన్న, నర్సిములు, బాబు, గోపాల్, రఘు, ఆంజనేయులు ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

మాగనూర్: మండల కేంద్రంలో వెలసిన శ్రీ లక్ష్మినర్సింహస్వామి ఆలయ అభివృద్ధికి భక్తులు చేస్తున్న సహకారం స్ఫూర్తిదాయకమని ఆలయ కమిటీ అధ్యక్షుడు రమేష్‌గౌడ్ అన్నారు. బుధవారం దేవాలయంలో మక్తల్ మండలం పంచలింగాలకు చెందిన భక్తులు బిలకంటి శ్రీనివాస్, బిలకంటి శ్రీలత దంపతులు నూతన కల్యాణ మండపంలో కరెంట్ వైరింగ్ కోసం రూ. 25 వేలు విరాళం అందించగా వారిని అభినందించారు. అనంతరం దాతలతో ప్రత్యేక పూజలు జరపించారు. కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

నారాయణపేట ఎడ్యుకేషన్: జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్నీ ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల కళాశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నరేష్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో డీఐఈఓ కార్యాలయంలో డీఐఈఓకు వినతి పత్రాన్ని అందజేశారు. కళాశాలలు ప్రారంభమై నేటికి 12 రోజులు గడుస్తున్నా అనేక కళాశాలల్లో ఇప్పటికి కనీస వసతులు కల్పించలేదన్నారు. అలాగే ప్రైవేట్ కళాశాలలో కూడా కనీస సౌకర్యాలు లేకుండా ఇష్టానుసారంగా తరగతులు నిర్వహిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య



పగిడిమారిలో బడిబాట ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

మాగనూర్: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందిస్తున్నామని, చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మాగనూర్ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి అన్నారు. బుధవారం మాగనూర్‌లో బడిబాటలో కార్యక్రమంలో భాగంగా ఇంటింటి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించడం వలన ఆర్థిక భారం తగ్గుతుందని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ తులసి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొంది.

ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం

ఊట్కూరు: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దామని తహసీల్దార్ చింతరవి అన్నారు. బుధవారం పగిడిమారి గ్రామంలో తాపస్ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన బడిబాట ప్రచార కార్యక్రమాన్ని సందర్శించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయుల చేత నాణ్యమైన విద్య అందిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో తాపస్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహ, కిరన్, కల్పన, బాలు, మహేందర్, నవనీత పాల్గొన్నారు.

రహదారులపై బోర్డులను తొలగించాలి

ధన్వాడ: మండల కేంద్రంలోని హోటల్స్ నిర్వాహకులు రోడ్డును ఆక్రమించి బోర్డులు ఏర్పాటు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నారాయణపైట-హైదరాబాద్ ప్రధాన రహదారిపై అయితే రోడ్డును ఆక్రమించుకొని మరీ బోర్డులు ఏర్పాటు చేయడంతో తీవ్ర ఇక్కట్లు పడుతున్నామని పలువురు వాహనదారులు పేర్కొంటున్నారు. వాహనాలు కూడా రోడ్డు పక్కనే పార్కింగ్ చేస్తుండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

నర్వ: వేసవి సెలవుల అనంతరం పునఃప్రారంభం అవుతున్న పాఠశాలల్లో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని క్లస్టర్ హెచ్‌ఎం భాగ్యలక్ష్మీ అన్నారు. బుధవారం పెద్దకడ్మూర్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులతో సమావేశమై పలు సూచనలు చేశారు. మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా తయారు చేసి విద్యార్థులకు వడ్డించాలన్నారు. అలాగే వంట గదిని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు



ఊట్కూరు: పుణ్యక్షేత్రాలను సందర్శించాలనుకునే వారి కోసం నారాయణపేట నుంచి ప్రత్యేక బస్సులను నడుపనున్నట్లు ఉట్కూరు ఆర్టీసీ సిబ్బంది సురేష్‌రావు తెలిపారు. ఈ మేరకు టూర్ల ప్యాకేజీలకు సంబంధించిన కరపత్రాలను బుధవారం విడుదల చేశారు. తెలంగాణ, ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక తదితర ప్రాంతాల్లోని పుణ్యక్షేత్రాలకు వెళ్లాలనుకునే భక్తుల కోసం సూపర్‌డీలక్స్, లక్జరీ తదితర బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక రోజు, రెండు రోజుల పాటు యాత్రలు చేయవచ్చని ఆసక్తి గల ప్రయాణికులు నారాయణపేట డిపోలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాస్కర్, డాక్టర్ సుభాష్, కొండస్ గోపాల్, హనుమంతు, వెంకటప్ప, కండక్టర్ హనుమంతు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాకారం

ధన్వాడ: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నుంచి ఆశించేది ఒక్కటే అని అదే ప్రేమ.. ఆశీర్వాదం అని నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. బుధవారం ధన్వాడ మండల కేంద్రంలోని ధన్వాడ ఫాంక్షన్ హాల్‌లో ఇందిరమ్మ ఇంటి పత్రాలతో పాటు కల్యాణలక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి పేదవాడి సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేస్తుందన్నారు. కొంత మంది తనపై లేని పోని అభియోగాలు మోపుతూ అభివృద్ధి చేయడంలేదని విమర్శిస్తున్నారని.. తాను ఆడపిల్లను కాదని ఆడపులి అని ప్రతిపక్షాల బెదిరింపులకు భయపడనని కౌంటర్ వేశారు. ధన్వాడ మండల కేంద్రంలో డివైడర్ ఏర్పాటు కోసం రూ.13 కోట్లతో ప్రపోజల్స్ పంపించామని, అలాగే డిగ్రీ కళాశాల భవనం నిర్మాణం కోసం కూడా ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. కొండాపూర్ గ్రామంలో రూ.40 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం పనులు త్వరలో ప్రారంభం అవుతాయన్నారు. అనంతరం ఆమె అభిమానులు టీపీసీసీ అధ్యక్షురాలిగి ఎన్నికై నందుకు గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదశివారెడ్డి, తహసీల్దార్ సింధుజ, ఎంపీడీఓ సాయిప్రకాష్, కాంగ్రెస్ నేత నరహరి పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

కర్ణాటక మంత్రితో మంత్రి వాకిటి శ్రీహరి భేటీ

కృష్ణా: కర్ణాటక రాష్ట్ర చిన్న నీటిపారుదల శాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి బోసురాజును రాయచూర్‌లోని ఆయన నివాసంలో బుధవారం రాష్ట్ర నూతన మంత్రి వాకిటి శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను పూలమాల, శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంతో బోజురాజుకు అవినాభవ సంబంధం ఉందని, అలాగే గతంలో రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర విషయంలో ఈ ప్రాంత నాయకులకు బోజురాజ్ అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు.అభివృద్ధి విషయంలో ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకోవాలనే ఉద్దేశంతో ఈ భేటీ జరిగిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.



మంత్రి బోజురాజును కలిసి సన్మానించిన వాకిటి శ్రీహరి

మంత్రిని సన్మానించిన ఎంపీడీఓల బృందం

ఊట్కూరు: రాష్ట్రమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని ఎంపీడీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు ధనుంజయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రికి పూల మొక్క అందజేసి శాలువాతో సన్మానించి అభినందలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రమేశ్ కుమార్, కోశాధికారి శ్రీధర్, ఎంపీడీఓలు సాయిలక్ష్మి, కొండన్న, నర్సింహారెడ్డి, శ్రీనివాసులు, సుదర్శన్ పాల్గొన్నారు.

మంత్రి వాకిటి శ్రీహరికి శుభాకాంక్షల వెల్లువ

మక్తల్: రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరికి బుధవారం మక్తల్‌లో వివిధ శాఖలకు చెందిన అధికారులు, కార్యకర్తలు, నాయకులు పూలమొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గద్వాల్ జిల్లా జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్యలతో పాటు కాంగ్రెస్ నాయకులు నోటు పుస్తాకాలు, పెన్నులు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పూలమాలలు, శాలువాలు తీసుకోరాకుండా మొక్కలు , విద్యార్థులకు ఉపయోగపడే నోటు పుస్తకాలు, పెన్నులు తీసుకోరావాలని కోరారు.



మంత్రి వాకిటి శ్రీహరిని సన్మానిస్తున్న ఎంపీడీఓలు

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి



మహసభల వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

కోస్గి రూరల్: కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు లెబర్‌కోడ్‌లను రద్దు చేయాలని, అలాగే కార్మికులను కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని టీయూసీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎదిరింటి నర్సింములు డిమాండ్ చేశారు. జిల్లాలో ఈ నెల 15, 16న నిర్వహించనున్న టీయూసీఐ జిల్లా ప్రథమ మహసభ పోస్టర్‌ను బుధవారం పట్టణంలోని శివాజి చౌరస్తాలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్లకు కారుచౌకగా విక్రయించవద్దని డిమాండ్ చేశారు. మహసభలకు గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ, ఆటో, రైస్‌మిల్, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా నాయకులు కాశినాథ్ , మాస్‌లైన్ సబ్ డివిజన్ కార్యదర్శి కోండ నర్సింములు , శ్రీనివాసులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను విజయవంతం చేద్దాం

దామరగిద్ద: అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ నెల 15, 16 తేదీల్లో నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న మహాసభలను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జాతీయ నాయకుడు రామకృష్ణ, సీయూటీఐ జిల్లా కార్యదర్శి నర్సింములు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంక్ ఆవరణలో టీయూసీఐ జిల్లా మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్‌ఐ , బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు

కోస్గి రూరల్: గ్రామీణ ప్రాంతాల్లోని రైతుల భూసమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు కొనసాగిస్తున్నట్లు కోస్గి , గుండుమాల్ మండల తహసీల్దార్‌లు బక్క శ్రీనివాసులు, భాస్కరస్వామి అన్నారు. బుధవారం మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించగా మల్‌రెడ్డిపల్లిలో 17, గుండుమాల్ మండలంలోని భక్తిమళ్ల, అమ్లీకుంట గ్రామాలలో 14 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. కార్యక్రమంలో యంఆర్ఐ సుభాష్, వెంకట్రాములు, సీనియర్ అసిస్టెంట్ రామేశ్వరమ్మ పాల్గొన్నారు.

20 దరఖాస్తుల స్వీకరణ

కొత్తపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులు బుధవారంతో ముగిసినట్లు తహసీల్దార్ జయరాములు తెలిపారు. మండలంలో నిర్వహించిన సదస్సులో చివరి రోజు 20 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వారం రోజులుగా నిర్వహించిన గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులను గ్రామాల వారిగా విభజించి భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంఆర్ఐ శ్రావణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ నర్సింములు, సిబ్బంది పాల్గొన్నారు.



కొత్తపల్లిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న తహసీల్దార్ జయరాములు

కాంగ్రెస్ పాలనలో ప్రజలకు వైద్యం కరువు

నారాయణపేట రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ ప్రజలకు వైద్యం అందకుండా చేసిందని జిల్లా బీజేపీ అధ్యక్షుడు సత్యయాదవ్ విమర్శించారు. బుధవారం నారాయణపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఆస్పత్రిని తరలించడంపై స్పందించారు. జిల్లా కేంద్రంలో ఉన్న ఆస్పత్రిని తరలించినప్పుడు దాదాపు 60 వేల జనాభా ఉన్న మున్సిపాలిటీ ప్రజలకి ప్రత్యామ్నాయ ఏర్పాటు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వెంటనే జిల్లా కేంద్రంలో ఏరియా ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని కోరారు. తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ ఈనెల 13న జిల్లా కేంద్రంలో బీజేపీ రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ ఆధ్వర్యంలో 24 గంటల సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ దీక్షలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో బీజేపీ జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు, నామాజీ పాల్గొన్నారు.

రైతు భరోసా నగదు జమచేయాలి

నారాయణపేట: రైతు భరోసా నగదును తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీపీఎం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. ఎకరాకు రూ.7,500 ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం యాసంగిలో రూ.6 వేలే చెల్లించదన్నారు. 2025 ఏడాదికి గాను వానాకాలం ప్రారంభమైనప్పటికీ రైతు భరోసా ఊసెత్తడం లేదన్నారు. 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన రైతులకు మాత్రమే రూ.5 లక్షల బీమా వర్తింప చేయడంపై విమర్శలు కుప్పించారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామరెడ్డి, నాయకులు గోపాల్, బాల్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.